











రేపు భూ భారతిపై అవగాహన సదస్సు

బంట్వారం: భూ భారతి చట్టం పై సోమవారం బుగ్గాపూర్‌లోని డీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10.30 గంటలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కోట్‌పల్లి తహసీల్దార్ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ప్రతీక్‌జైన్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. నాయకులు, రైతులు సకాలంలో హాజరవ్వాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశం

బంట్వారం: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం అన్నారు. తొర్మామిడి ఈద్గాలో రూ.10 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ సహకారంతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. మండలంలో రెండు విడతల్లో రూ.6 కోట్లకు పైగా నిధులతో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇబ్రహీం, నియామత్‌అలీ, తౌఫిక్, అజీం, యాకూబ్‌అలీ, సలీం, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం

దౌల్తాబాద్: మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. జిల్లా డీపీఎం రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలిగా నర్సమ్మ, కార్యదర్శిగా యశోద, కోశాధికారిగా లక్ష్మిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ నూతన కమిటీ మండలంలోని మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఐకేపీ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం హరినారాయణ, సీసీలు రామకృష్ణ, బాల్‌రాజు, రాజు, జయమ్మ, అకౌంటెంట్ అనందమ్మ తదితరులున్నారు.

మాస శివరాత్రి ప్రత్యేక పూజలు

కొడంగల్ రూరల్: పట్టణంలోని శ్రీమహాదేవుని ఆలయంలో శనివారం మాస శివరాత్రిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 10 గంటల నుంచి లింగాష్టక పారాయణం, 12.30 గంటలకు అభిషేకం, అష్టోత్తర శతనామావళి, విశేష అలంకరణతో దూప దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం 5.30గంటలకు వీరశైవ సమాజం ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం చేశారు.











బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య

షాద్‌నగర్: దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం బీజేపీతోనే సాధ్యమని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో గావ్ చలో-బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందె బాబయ్య, జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్‌గుప్తా హాజరై గ్రామంలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశంలో ప్రధాని మోదీ పాలనలో ప్రజలందరికీ సుపరిపాలన అందుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కుర్మయ్య, బూత్ అధ్యక్షుడు రాజు, అజయ్, సురేష్, అంజయ్యగౌడ్, శివకుమార్, శ్రవణ్, శ్రీశైలం, గణేష్, సురేష్, గోపాల్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



డ్రైనేజీలను పరిశీలిస్తున్న కమిషనర్ ఖాజామొయిజుద్దీన్

మున్సిపల్ కమిషనర్ ఖాజామోయిజుద్దీన్

మొయినాబాద్‌రూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ ఖాజామొయిజుద్దీన్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలో ఆయన పర్యటించి మురుగు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపై మురుగు నీరు ఉండడం చూసి ఆయన మాట్లాడుతూ.. వీధుల్లో ఎప్పటికప్పుడూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కార్మికులకు సూచించారు. రోడ్లపై చెత్త తొలగించాలని, ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్లల్లోని చెత్తను మున్సిపల్ వాహనాల్లోనే వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సంధ్యారాణి, వెంకటేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.







ధారూరు మార్కెట్‌కు 863 బస్తాల ధాన్యం రాక

ధారూరు: స్థానిక వ్యవసాయ మార్కెట్‌కు శనివారం 863 బస్తాల 1010 రకం వడ్లు వచ్చాయని ఏఎంసీ కార్యదర్శి సిద్దమ్మ తెలిపారు. క్వింటాలుకు రూ.1,900 నుంచి రూ.2 వేల వరకు ధర పలికిందని పేర్కొన్నారు. మొక్కజొన్న 265 బస్తాలు వచ్చాయని, క్వింటాలుకు రూ.2,270 నుంచి రూ.2,340 వరకు.. అలాగే కందులు 45 బస్తాలు వచ్చాయని క్వింటాలుకు రూ.6,500 నుంచి రూ. 7,160 వరకు ధర పలికిందని ఆమె వివరించారు. సోనా రకం వడ్లు 65 బస్తాలు వచ్చాయని, క్వింటాలుకు రూ.2 వేల నుంచి 2,180 వరకు, పసుపులో కాడి రకం క్వింటాలుకు రూ.10,700 నుంచి 11,600 వరకు, పసుపులో గుండు రకం క్వింటాలుకు రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు అమ్మకాలు జరిగాయని పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

షాద్‌నగర్: మానవ శరీరంలోని అన్ని అవయవాలకన్నా నేత్రాలు ఎంతో ప్రధానమైనవని కంటి వైద్యురాలు రమ్య అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి తేజస్విని, డాక్టర్ అగర్వాల్ ఆస్పత్రి ప్రతినిధులు చందు, హరీశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

